డిమాండ్ల సాధనకై డిమాండ్స్ డే పాటిస్తున్న డిపో కార్మికులు

మధిర,జనవరి 22, (వుదయం):

తెలంగాణ ఆర్టీసీలో యూనియన్ల పై ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు ఎన్నికల జరపాలి. కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడులను రాష్ట్రంలో అమలు చేయబోమని రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి పంపాలి.విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేసి ఆర్టీసీలకు అవకాశం కల్పించాలి . ప్రజలు,ఆర్టీసీ పై భారాలు మోపే విద్యుత్ సవరణ బిల్లు 2025 ను ఉపసంహరించుకోవాలి.రిటైర్ అయిన వారికి రావలసిన అన్ని బకాయిలు వెంటనే చెల్లించాలి. ఎం.వి యాక్ట్ 2019లో సవరణ చేయాలని 2021,2025 వేతన ఒప్పందాలు చేయాలని ,2017 వేతనాల ఆధారంగా అలవెన్సులు పెంచాలి. 29 కార్మిక చట్టాల స్థానాల్లో తెచ్చిన నాలుగు లేబర్ కోడలను రద్దు చేయాలని డిమాండ్ల సాధన కోసం ఫిబ్రవరి 12న సమ్మెలో పాల్గొనాలన్నారు.

పాఠశాల విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ

మధిర జనవరి 22, (వుదయం):

మాటూరు, మర్లపాడుజిల్లాపరిషత్ పాఠశాలల్లో, ఎస్.ఎస్.సి. చదువుతున్న విద్యార్థులకు మధిర ప్రభుత్వ వైద్యశాల నర్సింగ్ సూపరింటెండెంట్ రాజ రాజేశ్వరి పరీక్ష అట్టలు,పెన్స్,పెన్సిల్స్, చాకోలెట్స్ అందచేసి, పరీక్షలు బాగా వ్రాసి, మంచి మార్క్స్ తెచ్చుకోవాలని దీవించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ నేత్ర వైద్యులు డాక్టర్ రాజశేఖర్, రిటైర్డ్ ఎమ్.డి.ఓ. మాధవరపు నాగేశ్వరరావు,పాఠశాల ప్రధానోపాధ్యాయ, ఉపాధ్యాయ వర్గం, విద్యార్థులు పాల్గొని, రాజ రాజేశ్వరి దాతృత్వాన్ని,సహృదయాన్ని ప్రసంశించారు.

ఆచార్య ఎండ్లూరి సుధాకర్ సాహిత్యం

- **సమాలోచన జాతీయ సదస్సు**

ఖమ్మం, జనవరి 22 (వుదయం):

ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈ నెల 21, 22 తేదీల్లో ఆచార్య ఎండ్లూరి సుధాకర్ సాహిత్యం సమాలోచన రెండు రోజుల జాతీయ సదస్సు ఘనంగా జరిగింది. రెండు రోజులుగా దాదాపు 15 సెషన్లుగా సుమారు 200 మంది ఎండ్లురి సుధాకర్ సాహిత్యం పై పరిశోధనా పత్రాలను సమర్పించారు. దాదాపు ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వెయ్యి మందికి పైగా అతిథులు,పుర ప్రముఖులు సాహితీ ప్రియులు, కవులు, రచయితలు, విద్యవేత్తలు, రాజకీయ నాయకులు, కళాకారులు పాల్గొన్నారు . మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన ఈ సదస్సులో విద్యార్థినులు ఎంతో ఆసక్తితో పాల్గొని సాహిత్యాన్ని ఆకలింపు చేసుకున్నారు.పడుగ వాతావరణంలో జరిగిన ఈ జాతీయ సాహిత్య సదస్సు మొదటి సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ విమర్శకులు ముఖ్య ప్రసంగీకులు గుంటూరు లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ ఏండ్లురు సాహిత్యం దళిత జాతికి ఉభయ తెలుగు రాష్ట్రాలకు సుపరిచితమైందే వారి సాహిత్యంలో ఎందరో పరిశోధనలు తయారయ్యారని ఎన్నో ఉత్తమ రచనలు చేశారని దళిత సాహిత్యానికి చుక్కని అని కొనియాడారు. ముగింపు సెషన్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో దళిత సాహిత్యంలో పేరెన్నిక గన్న కవి ,రచయిత కీర్తిశేషులు ఎండ్లూరి సుధాకర్ అని కొనియాడారు. దళితుల పక్షాన బలమైన గొంతకనీ ,వారి సాహిత్యాన్ని మరింతగా ప్రజలకు విద్యార్థులకు చేరువ చేయాలని అభిప్రాయపడ్డారు ఇలాంటి సమావేశాలు మరెన్నో భయ తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశమంతటా జరగాలని సూచించారు.ప్రారంభ సమావేశానికి అధ్యక్షులుగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భానోత్ రెడ్డి వ్యవహరించారు . ప్రత్యేక అతిథులుగా ప్రొఫెసర్ కాసిం , మువ్వా శ్రీనివాస్ రావు, అప్సర్ , విశిష్ట అతిథులుగా కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్ లర్ కే ప్రతాపరెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్ లర్ ఎం కుమార్ పాల్గొని మాట్లాడారు. మరొక అతిథి పోనుగోటి కృపాకర్ మాదిగ విచ్చేసి మాట్లాడారు ఈ కార్యక్రమ నిర్వాహకులు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల తెలుగు విభాగం అధిపతి ప్రొఫెసర్ చేకూరి రమేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు, లెక్చరర్ పేరెల్లి శ్రీను, నిర్వాహకులుగా వ్యవహరించి సభను ముందుండి నడిపించుటలో తోడ్పాటున అందించారు . ఈ వేదిక పైనుండి అనేక పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏండ్లూరి సుధాకర్ కుమార్తె మానస , రచయిత్రి జూపాక సుభద్ర , వై చిన్నప్పయ్య ,పరంజ్యోతి , జీవన్ కుమార్ ,డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ ఎన్ గోపి పాల్గొన్నారు.

ప్రముఖ న్యాయవాది తెలంగాణ బార్ కౌన్సిల్ ఎలక్షన్ కు మద్దతు

- **తెలపడం కోసం హాజరయ్యారు**

ఖమ్మం, బ్యూరో జనవరి 22,(వుదయం):

ఖమ్మం నగరంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో గల బార్ కౌన్సిల్ అసోసియేషన్ కార్యాలయంలో పిట్టల సునీల్ కుమార్ అనే అడ్వకేట్ కు బార్ కౌన్సిల్ ఎలక్షన్లో మద్దతు తెలుపుతూ ఇంటర్నేషనల్ లాయర్ శ్రీనివాస్ రావు కావేటి ప్రసంగించారు . న్యాయవాదులకు అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ఇంతవరకు ఎక్కడా పాస్ అవ్వలేదని దీనివలన సెక్యూరిటీ ప్రాబ్లం అవుతుందని అన్నారు . దానిని వెంటనే అమలు చేయాలని కోరారు . న్యాయవాది చాలా కోర్సులలో మహిళలకు సరైన బాత్రూం ఏర్పాట్లు లేవని అలాగే న్యాయవాదులకు ఈఎస్ఐ ఇన్సూరెన్స్ ఏ గవర్నమెంట్ ఇవ్వలేదని వెంటనే అవకాశాలు కల్పించాలని అన్నారు . డెమోక్రసీ వ్యవస్థలో జ్యూడిషన్ మోస్ట్ ఇంపార్టెంట్ అని సుప్రీమ్ కోర్ట్ లో బార్ అండ్ బెంచ్ ఉంటాయి . బెంచ్ మీద ఉన్న వారికి వసతులు ఉన్నాయి గాని బార్ కౌన్సిల్ అసోసియేషన్ వారికి లేవు . వారికి కూడా వసతులు కల్పించాలి . కోర్ట్ వ్యవస్థలలో లైబ్రరీ లు ఏర్పాటు చేయాలి . కొత్త న్యాయవాదులకు , అడ్వకేట్లకు ట్రైనింగ్ అనేది కల్పించి ఐటి ఏఐ కూడా నేర్పించాలి . బార్ కౌన్సిల్ వారు ఎవరైతే లైబ్రరీని మెయింటైన్ చేయలేకపోతున్నారో వారికి కూడా వసతులు కల్పించాలి . విదేశాలలో ఉన్న లాయర్లకు మన్న లాయర్లకు వ్యత్యాసం ఎంత ఉన్నదో తోటి న్యాయవాదులతో ఇలాంటి మరికొన్ని విషయాలను షేర్ చేసుకోవడానికి వచ్చానని పేర్కొన్నారు . రాజకీయ పార్టీలకు అతీతంగా న్యాయవాదుల అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు , సెక్రటరీ గద్దల దిలీప్ కుమార్ , వరంగల్ సీనియర్ న్యాయవాది భూపతి శంకర్ , అడ్వకేట్ ఇద్వార్డ్ శామ్యూల్ మద్దెల (ఎన్జీవోఎస్ నెట్వర్క్ చైర్మన్) , ఖమ్మం జిల్లా కోర్టు న్యాయవాదులు చెన్నోజు వెంకటరమణాచారి , కొల్లి నాగేశ్వరరావు , ప్రసాద్ , నరసింహారావు , ఉపేందర్ లు పాల్గొన్నారు .

అగ్రికల్చర్ కాలేజీలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన సదస్సు

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

అశ్వరావుపేట జనవరి 22 (వుదయం):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట అగ్రికల్చర్ కాలేజీ ప్రాంగణంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'అరైవ్ అలైవ్' (ఎర్రివే అలీవ్) రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించబడింది. పాల్వంచ డీఎస్పీ శ్రీ సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సు విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంలో కీలకంగా నిలిచింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అశ్వారావుపేట శాసనసభ్యులు శ్రీ జారే ఆదినారాయణ మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు సమాజంపై బాధ్యత కలిగిన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. నేటి యువతే రేపటి దేశ భవిష్యత్తు అని, వారి చేతుల్లోనే సమాజ మార్పు ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రతిభ కలిగిన విద్యార్థులుగా మీరు ఎదుగుతూనే, సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడానికి వారధులుగా నిలవాలని ఎమ్మెల్యే సూచించారు. విద్య అనేది కేవలం ఉద్యోగం కోసమే కాకుండా, బాధ్యతాయుత జీవన విధానాన్ని అలవర్చుకునేందుకు ఉపయోగపడాలని అన్నారు. ముఖ్యంగా రోడ్డు భద్రత విషయంలో విద్యార్థులు ఆదర్శంగా నిలవాలన్నారు.ప్రజల ప్రాణాలను కాపాడే బాధ్యతతో ఎల్లప్పుడూ విధుల్లో నిమగ్నమై ఉండే డాక్టర్లు,పోలీస్ అధికారులు తమ విలువైన సమయాన్ని కేటాయించి విద్యార్థుల కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రశంసించారు. విద్యార్థులలో ఆలోచనా విధానంలో మార్పు తీసుకురావడమే ఈ సదస్సు ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.జీవితంలో సురక్షిత ప్రయాణం అత్యంత ప్రాథమికమైన మరియు ముఖ్యమైన అంశమని, వేగం కంటే గమ్యాన్ని క్షేమంగా చేరుకోవడమే నిజమైన విజయం అని ఆయన విద్యార్థులకు హితవు పలికారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడం వల్ల ఎన్నో కుటుంబాలు అనాథలవుతున్నాయని,ఒక్క క్షణం నిర్లక్ష్యం జీవితాంతం బాధను మిగుల్చుతుందని హెచ్చరించారు.రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు ప్రభుత్వం చేపట్టిన 10 రోజుల ప్రత్యేక 'అరైవ్ అలైవ్' అవగాహన ప్రచార కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, యువత చురుగ్గా పాల్గొని ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని కోరారు. హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగించడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం వంటి అంశాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా పాల్వంచ డీఎస్పీ సతీష్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా యువతే బలవుతుందని, చిన్న జాగ్రత్తలు పెద్ద ప్రమాదాలను నివారిస్తాయని తెలిపారు. ట్రాఫిక్ నియమాలు శిక్షల కోసం కాదని, ప్రజల ప్రాణాల రక్షణ కోసమేనని వివరించారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులలో కూడా ఈ అవగాహనను విస్తరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఇలాంటి అవగాహన సదస్సులు విద్యార్థుల జీవితాల్లో మార్పు తీసుకువస్తాయని, రోడ్డు భద్రతపై అవగాహన పెంచడంలో ప్రభుత్వ చర్యలు ప్రశంసనీయమని అన్నారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు, పోలీస్ అధికారులు కలిసి రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని, ఇతరులకు అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

మర్లపాడు ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రారంభమైన సీఎం కప్ క్రీడలు

మధిర,జనవరి 22, (వుదయం):

గ్రామీణ ప్రాంతంలో ప్రతిభా క్రీడాకారులను గుర్తించే ప్రక్రియలో భాగంగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన సీఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా మధిర మండలంలోని మర్లపాడు ఉన్నత పాఠశాలలో వాలీబాల్ పోటీలు క్లస్టర్ స్థాయిలో పోటీలు ప్రారంభించడం జరిగిందని మర్లపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి బీమరాజు తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ మాజీ సర్పంచ్ సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ క్రీడల వలన మానసిక ఉల్లాసంతో పాటు చక్కని ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చని, ప్రతిరోజు క్రీడలకు కొంత సమయం కేటాయించినట్లయితే సంపూర్ణ ఆరోగ్యతో పాటు మానసిక పటుత్వం సాధించవచ్చని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ నిర్వహించడం అభినందనీయమని తెలియజేస్తూ క్లస్టర్ స్థాయిలో రాణించిన చిన్నారులు మండల స్థాయిలో కూడా చక్కగా ఆడుతూ జిల్లా స్థాయి కి వెళ్లాలని ఆకాంక్షించారు. క్రీడలు నిర్వహణలో భాగంగా రెండవ రోజు మర్లపాడు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వాలీబాల్ పోటీల విజేతల వివరాలు బాలుర సీనియర్స్,జూనియర్స్ విభాగం నందు ప్రథమ బహుమతి జడ్పిహెచ్ఎస్ మర్లపాడుద్వితీయ బహుమతి జడ్పి హెచ్ఎస్ మాటూరు బాలికల సీనియర్స్,జూనియర్స్ విభాగం నందు ప్రథమ బహుమతి జడ్పిహెచ్ఎస్ మర్లపాడు, ద్వితీయ బహుమతి జడ్.పి.హెచ్.ఎస్ మాటూరు పాఠశాలలు బహుమతులు సాధించారు. గెలుపొందిన వారికి ఈ నెల 28న మధిరలో మండల స్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందని క్రీడల కార్యదర్శి, మాటూరు ఉన్నత పాఠశాల పిడి బొగ్గుల శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వి వెంకటేశ్వర్లు, కమలాకర్ రావు ఉప సర్పంచ్ యు పకీరారెడ్డి మర్రపాడు గ్రామ పెద్దలు చల్లా లింగారెడ్డి,మాజీ సర్పంచ్ వి నాగిరెడ్డి,ఆర్ రాంబాబు యస్ వెంకట్ రెడ్డి మాటూరు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సునీత వీరయ్య,మర్లపాడు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించాలి

కోదాడ, జనవరి 22(వుదయం):

రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా పట్టణంలోని కేఆర్ఆర్ కళాశాలలో సర్పంచులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వాహన తనిఖీ అధికారులు (ఎంవీఐ) శ్రీనివాసులు, రాజ్ మహమ్మద్ లు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలని కోరారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం వంటి అంశాలపై యువతను చైతన్యపరచాలన్నారు. గ్రామ సభల ద్వారా రోడ్డు భద్రతపై చర్చించాలని వారు కోరారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడంలో సర్పంచులు చొరవ చూపాలని సూచించారు. రోడ్డు ప్రమాద రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుతామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది మరియు సర్పంచులు పాల్గొన్నారు.

సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ఉమ్మడి జిల్లాలో ఉత్తమస్థానం

సత్తుపల్లి, జనవరి 22 (వుదయం) :

డిప్లొమా మొదటి, రెండవ మరియు మూడవ సంవత్సరం సెమిస్టర్/ ఫైనల్ పరీక్ష ఫలితాలు ఇటీవల యస్ బిటి ఈటి హైదరాబాద్ వారు విడుదల చేసిన సంగతి విదితమే. ఈ ఫలితాలల్లో సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల డిప్లొమా విభాగం విద్యార్థినీ,విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాలో ఉత్తమస్థానంలో నిలిచి కళాశాల ఘనతను పునరావృతం చేశారని కళాశాల సెక్రటరీ&కరస్పాండెంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డి పత్రిక ప్రకటన విడుదల చేసారు. బ్రాంచీల వారిగా విద్యార్థులు సాధించిన ఫలితాలు: మొదటి సంవత్సరం

01) డిప్లొమా ఇన్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్(డిసిఎస్ఈ)

01) శీలం. భరత్ రెడ్డి 25393 సిఎస్ 010, ఎస్ జి పి ఏ 9.63/10

02) సయ్యద్. నజీర్ పాషా 25393 సిఎస్ 034, ఎస్ జి పి ఏ9/10

03) గోదా యస్వంత్ 25393 సిఎస్ 005, ఎస్ జి పి ఏ 8.69/10.

02) డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్స్&కమ్యూనికేషన్ ఇంజనీరింగ్(డిఈసి ఈ)

01) మిద్దె.కృష్ణప్రియ25393 ఈసీ 004, ఎస్ జి పి ఏ9.38/10

02) బూరుగు.రాజేష్25393 ఈసీ 002, ఎస్ జి పి ఏ 9.06/10

03) షేక్.వసీం25393 ఈసీ 007, ఎస్జిపిఏ 8.75/10

03)డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్&ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (డిఈఈఈ)

01) పెంటికల.నావధీర్25393ఈ ఈ 004, ఎస్ జి పి ఏ 9.19/10

రెండవ సంవత్సరం

01) డిప్లొమా ఇన్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్(డిసిఎస్ఈ)

01) పాలోజు.గీతశ్రీ24393సిఎస్ 030, ఎస్ జి పి ఏ 9.83/10

02) మిద్దె.భవిత 24393 సిఎస్ 017, ఎస్ జి పి ఏ 9.5/10

03) కంచర్ల.కోమలి24393 సిఎస్ 015, ఎస్ జి పి ఏ 8.98/10

04) బైరెడ్డి.శివాని 24393 సిఎస్ 019, ఎస్ జి పి ఏ 8.98/10

02) డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్స్&కమ్యూనికేషన్ ఇంజనీరింగ్(డిఈసిఈ)

01) విశ్వనాధుని.యస్వంత్ 24393 ఈసీ007, ఎస్ జి పి ఏ 9.29/10

02) కకనబోయిన.హేమంత్ సాయి 24393 ఈసీ 012, ఎస్ జి పి ఏ 8.63/10

03) రావూరి. ఆదిత్య24393 ఈసీ 002, ఎస్ జి పి ఏ 8.52/10

03) డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్&ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (డిఈఈఈ)

01) తాటి.అభిషేక్ రాజా వర్ధన్ రావు24393ఈ ఈ 008, ఎస్ జి పి ఏ 9.5/10

02) కీర్తి.కిషోర్ సాయి చరణ్ 24393ఈఈ 007, ఎస్ జి పి ఏ 7.65/10.

మూడవ సంవత్సరం

01) డిప్లొమా ఇన్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్(DCSE డిసి ఎస్ ఈ)

01)గజేంద్రుల.సంకీర్తన 23393 సిఎస్031, ఎస్ జి పి ఏ : 8.98/10

02)వాకాడని.భవ్య శ్రీ 23393 సిఎస్ 044, ఎస్ జి పి ఏ: 8.74/10. 03) వినుకొండ.హేమ ఉదయ్ కుమార్ రాజు23393 సిఎస్ 015, ఎస్ జి పి ఏ : 10/8.61అను విద్యార్థినీ, విద్యార్థులు 10కి 10(10/10) గ్రేడ్ పాయింట్స్ సాధించి జిల్లాలో ప్రథమ స్థానం కైవసం చేసుకోవడంతో పాటు మిగిలిన విద్యార్థులు కూడా 9 గ్రేడ్ పాయింట్స్(ఎస్ జి పి ఏ)పైబడి సాధించారు.ఈ సందర్భముగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి.పార్థసారథిరెడ్డి ,విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి. అన్విద వర్చువల్ రియాలిటీ సిస్టమ్(విఆర్ఎస్)ద్వారా విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు/శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాలోనే ప్రథమస్థానంలో నిలిచిందని చెప్పడానికి సంతోషిస్తున్నామని తమ విద్యార్థులు ఇంతటి ప్రతిభా కనపరచి మంచి ఫలితాలు సాధించి జిల్లాకే గర్వకారణం నిలిచారని చెప్పారు.కళాశాల సెక్రటరీ&కరస్పాండెంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్:పూటుకూరి.శేషారత్నకుమారి కళాశాల డిప్లొమా డీన్ తోమండ్రు.రాంబాబు మరియు అన్ని విభాగాల హెచ్ ఓ ఎస్ లు అభినందనలు తెలియజేశారు.

మాజీ డైరెక్టర్ కుటుంబాన్నీ పరామర్శించిన... మాజీ ఎమ్మెల్యే

నల్లగొండ,జనవరి 22 (వుదయం) :

నల్గొండ జిల్లా, శాలిగౌరారం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఏమిరెడ్డి నర్సిరెడ్డి తండ్రి ఏమిరెడ్డి పాపిరెడ్డి ఇటీవల కాలం చేశారు.గురువారం రోజు తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ వారి స్వగ్రామమైన ఖైరవునిబండ గ్రామంలో దశదిన కర్మలో పాపిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కట్ట వెంకటరెడ్డి, గుండ శీను, చాడ హతీష్ రెడ్డి, దుబ్బ వెంకన్న, మామిడి రమేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో మధిర మున్సిపల్ అభివృద్ధి వెనుకబడింది

మధిర,జనవరి22 (వుదయం):

కేసీఆర్ పదేళ్ల పాలనలో పరుగులు పెట్టిన మధిర మున్సిపాలిటీ అభివృద్ధి రెండేళ్ళ కాంగ్రెస్ పాలనలో మళ్లీ వెనుకబడిందని మాజీ జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. గురువారం నాడు మధిర పట్టణం లోని 17,18 వార్డుల్లో జరిగిన మార్నింగ్ వాక్ లో పార్టీ శ్రేణులతో కలసి పాల్గొన్న ఆయన ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు బాకీ పడిన వివరాలతో కూడిన బాకీ కార్డులను అందించి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీ లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో జరిగిన అభివృద్ధి తప్ప కొత్తగా కాంగ్రెస్ చేసింది ఏమి లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లో నిధులు మంజూరు అయినా వాటికే నేడు భట్టి విక్రమార్క హడావుడిగా ఎన్నికల ముందుశంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేస్తున్నారని తెలిపారు. హస్తం నేతలు ఎన్ని నాటక ప్రదర్శనలు చేసినా మధిర ప్రజలు వారికి మున్సిపల్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.మధిర అంటే కేవలం ఓట్ల కోసమే అన్నట్లు ఎప్పుడు ఎన్నికలు ఉన్నా టూరిస్ట్ లాగా భట్టి విక్రమార్క పర్యటనలు ఉంటాయని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని వార్డుల్లో పర్యటిస్తుంటే ప్రజల నుండి బీ ఆర్ స్ పార్టీ పట్ల మంచి ఆదరణ లభిస్తుందని మళ్లీ ప్రజలు స్పష్టంగా కేసీఆర్ పాలన కోరుకుంటున్నారన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపడాలి

రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

గ్రామాల్లో పారిశుద్ధ్యం, రెవెన్యూ సమస్యలపై తహశీల్దార్లు, ఎంపిడివోలతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, జనవరి - 22 (వుదయం) :

ప్రజలకు సత్వర న్యాయం అందేలా అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో తహశీల్దార్లు, ఎంపిడివోలతో రెవెన్యూ సమస్యలు, గ్రామాల పారిశుద్ధ్యంపై అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, అధికారులు ప్రజల దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ఇటీవల ఎన్నికైన నూతన సర్పంచుల శిక్షణా కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలను చేపట్టాలన్నారు. ఉదయాన్నే అధికారులు క్షేత్ర సందర్శనలు చేయాలన్నారు. గ్రామాల్లో వీధి దీపాల మరమ్మత్తులు చేపట్టాలన్నారు. గ్రామాలకు కేటాయించిన నిధులు 30 శాతం పారిశుద్ధ్యానికి, 30 శాతం త్రాగునీటి సరఫరాకు కేటాయించాలన్నారు. అన్ని గ్రామాల్లోని ట్రాక్టర్ లు పనిచేయు విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరాకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.రిజిస్ట్రేషన్లకు సంబంధించి స్లాట్లను ఏ రోజుకారోజు పరిష్కరించాలన్నారు. స్లాట్ల పెండింగ్ ఉండరాదని, ప్రజలకు అసౌకర్యం కల్గించవద్దని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పిదప 45 రోజుల్లో గ్రౌండింగ్ కాని యెడల, అట్టి వాటిని రద్దు చేసి, ఎమ్మెల్యే ల దగ్గర తాజా ప్రతిపాదనలు తీసుకోవాలన్నారు. ఇట్టి రద్దు విషయంలో మరీ నిరుపేదలు ఉండి, ఆర్థికంగా కట్టుకోలేని వారున్నచో స్వయం సహాయక సంఘాల నుండి రుణం ఇప్పించే విధంగా సహకరించి, వారికి తోడ్పాటు అందించాలన్నారు. భూభారతి పోర్టల్ లో డాటా ఎంట్రీ ఆపరేటర్లు సమయానికి లాగిన్ అవ్వాలని, లాగిన్ కాకుండా స్లాట్ లను క్యాన్సిల్ చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. బుక్ అయిన స్లాట్లన్నీ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ స

మున్సిపల్ ఎన్నికలకు ఏర్పాట్లు

మహబూబ్ నగర్, జనవరి 22 (వుదయం):

తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు త్వరలో షెడ్యూల్ విడుదల కానున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని గురువారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మహబూబ్ నగర్, గద్వాల, వనపర్తి, నాగరకర్నూలు, నారాయణ పేట జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉన్నామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు తెలిపారు. ఓటర్ జాబితా,పోలింగ్ కేంద్రాల జాబితా మ్యాపింగ్ చేసి ప్రచురించడం జరిగిందని తెలిపారు. వీటి వివరాలను ఇప్పటికే టీ.పోల్ లో నమోదు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు ఒక రౌండ్ పరిశీలించినట్లు తెలిపారు.ఆర్.ఓ ఏ.ఆర్.ఓ లను గుర్తించడం జరిగిందని తెలిపారు.. పోలింగ్ నిర్వహణకు సరిపడా సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. బ్యాలెట్ బాక్స్ లు సిద్ధంగా ఉన్నట్లు,పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ చేయనున్నట్లు తెలిపారు.కౌంటింగ్ నిర్వహణకు పాలమూరు యూనివర్సిటీ లో భవనాలను పరిశీలించినట్లు తెలిపారు.జోనల్ అధికారులు,ఫ్లయింగ్ స్క్వాడ్,ఎస్.ఎస్.టి బృందాల కు మెజిస్టీరియల్ అధికారాలు కల్పించేందుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. కాగా, ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా ఎన్నికలను సాఫీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు పాల్గొన్నారు.

రంజాన్ ఏర్పాట్లపై సమీక్ష

నారాయణపేట, జనవరి 22 (వుదయం)

వచ్చే నెలలో ప్రారంభమయ్యే పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఆచరించే ఉపవాస దీక్షలకు (రోజా), రంజాన్ పండగ రోజు కల్పించాల్సిన ఏర్పాట్ల పై గురువారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సమీక్షించారు.ఈ సమీక్షలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతేడాది మాదిరిగానే ఈ సారి కూడా రంజాన్ మాసాన్ని, పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, రంజాన్ మాస ఉపవాస దీక్షలకు అవసరమైన వసతి, సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆమె ఆదేశించారు. సమావేశంలో మైనార్టీ నాయకులు మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా నెల రోజుల పాటు పట్టణంలో తాగునీటి సరఫరా, విద్యుత్, పారిశుద్ధ్యం మెరుగు పర్చాలని కోరారు. ముఖ్యంగా ఆ నెల మొత్తం విద్యుత్ సరఫరా కు ఆటంకం లేకుండా ఆ శాఖ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వీటితో పాటు మసీదులు, ఈద్గాల వద్ద రోజూ సాయంత్రం మున్సిపాలిటీ చెత్త ఆటో రిక్షా ను అందుబాటులో ఉంచాలని, ఇఫ్తార్ ముగిసిన తర్వాత వ్యర్థ పదార్థాలను ఆ ఆటో రిక్షాల లో వేస్తారని లేదంటే ఆయా ప్రాంతాల్లో దుర్గంధం నెలకొంటుందని చెప్పారు. రంజాన్ పండగ కు పది రోజుల ముందు పట్టణంలో దుకాణాలు రాత్రి వేళల్లో తెరచి ఉంచేందుకు అనుమతి ఇవ్వాలని, పండగ షాపింగ్ ఎక్కువగా రాత్రి వేళల్లోనే చేస్తారని మైనార్టీ నాయకులు తెలిపారు. రంజాన్ పండగ రోజు ఈద్గా వద్ద షామియానాలు, టెంట్లు, తాగునీటి వసతి కల్పించాలని వారు కోరారు. రంజాన్ పండగ రోజు ఈద్గా వద్ద కు రావాలని జిల్లా కలెక్టర్ ను నాయకులు కోరారు. మైనార్టీ నాయకులు కోరిన వాటిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. శాఖల వారీగా అధికారులు ఆయా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామంలో నూ తగిన ఏర్పాట్లు చేయాలని డిపివో సుధాకర్ రెడ్డి కి కలెక్టర్ సూచించారు. అయితే రంజాన్ నెలలోనే హోలీ పండుగ వస్తుందని, పట్టణంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ముందస్తు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని డీఎస్పీ నల్లపు లింగయ్య తెలిపారు. రంజాన్ పండగ సందర్భంగా పోలీసు శాఖ ఇచ్చిన రాత్రి సమయం సడలింపును కొందరు యువకులు దుర్వినియోగం చేసుకునే అవకాశం ఉందని, అలా జరగకుండా ముస్లిం మత పెద్దలు పోలీసు శాఖకు సహకరించాలని డీ ఎస్పీ కోరారు. ఏదైనా చిన్న సంఘటన జరిగినా పట్టణ పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని ఎస్పీ డాక్టర్ వినీత్ మైనార్టీ నాయకులకు సూచించారు. జిల్లాలో పోలీసు స్టేషన్ ల వారీగా శాంతి సమావేశాలు ఏర్పాటు చేసి, పండుగలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా తగిన సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. కాగా రంజాన్ నెలలో విద్యుత్ సరఫరా కు అంతరాయం కలిగితే విద్యుత్ శాఖ కంట్రోల్ రూమ్ 8712470307 ను సంప్రదించాలని విద్యుత్ శాఖ అధికారి కోరారు.

ఈ సమావేశంలో ఆర్డీవో రామచందర్ నాయక్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎం.ఏ. రషీద్, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శైలజ, మున్సిపల్ మేనేజర్ అజీమ్, మైనార్టీ నాయకులు అమీరొద్దీన్, సర్ఫరాజ్ అన్సారి, మహిముద్ ఖురేషీ, అజీమ్ మడ్కీ, ఫిరోజ్,మహిముద్,అజహర్, ఎం.ఐ.ఎం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్, పట్టణ అధ్యక్షుడు తఖి, ఫీర్ తఖి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కకు సన్మానం

జయశంకర్ భూపాలపల్లి జనవరి 22(వుదయం):

పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ {సీతక్క} ను మహదేవపూర్ సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువలతో సన్మానించారు గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పర్యటించిన సర్పంచ్లకు శిక్షణ కార్యక్రమంలో భాగంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సీతక్క ను సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్ లు శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ మైనార్టీ ప్రెసిడెంట్ అస్రార్ ఖురేషి, సూరారం సర్పంచ్ మేకల శంకరమ్మ, చంద్రుపల్లి సర్పంచ్ గురుసింగ బాపు, మహాదేవపూర్ వార్డ్ సభ్యులు మహమ్మద్, నయుముద్దీన్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

4 రోజులు బ్యాంకులు బంద్ !

గద్వాల జనవరి 22 (వుదయం) :

నూతన సంవత్సరం 20026 జనవరి 24 నుండి బ్యాంకులకు వరుసగా 4 రోజులు సెలవులు ఉండనున్నాయి. జనవరి 24 (నాలుగో శనివారం),25 (ఆదివారం),26 (గణతంత్ర దినోత్సవం) సెలవులు కాగా 27(మంగళవారం) న సమ్మె జరగనుంది. వారానికి ఐదు పని దినాలు ఉండాలని డిమాండ్ చేస్తూ బ్యాంక్ ఉద్యోగులు సమ్మెకు పిలుపు,నిచ్చారు. అయితే ఈ రోజుల్లో డిజిటల్, ఏటీఎం సేవల్లో ఎలాంటి అంతరాయం ఉండదు.

రామ ప్రాణ ప్రతిష్ట వార్షికోత్సవ ర్యాలీ

సంగారెడ్డి , జనవరి 22 (వుదయం):

అయోధ్యలో శ్రీరామ ప్రాణ ప్రతిష్ట వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పటేల్‌గూడా నుంచి బీరంగూడ లోని వందనాపురి కాలనీలోని శ్రీరామాలయం వరకు భక్తులు భారీ సంఖ్యలో ర్యాలీగా చేరుకున్నారు. ఈ సందర్భంగా హిందూ బంధువులు "రామ నామ" స్మరణతో రామ సంకీర్తనలు చేస్తూ, కోలాటం ఆడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

ర్యాలీ మార్గమంతా భక్తి మయ వాతావరణం నెలకొంది. పాల్గొన్న భక్తులు భజనలు, కీర్తనలు పాడుతూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ర్యాలీకి మహిళలు, యువత, పిల్లలు సహా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వందనాపురం కాలనీలోని రామాలయానికి చేరుకున్న అనంతరం భక్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా రామ ప్రాణ ప్రతిష్ట వార్షికోత్సవం ప్రాముఖ్యత పై నిర్వాహకులు మాట్లాడారు. భక్తుల్లో ఐక్యతను పెంపొందించేలా, సంప్రదాయాన్ని నిలబెట్టేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

సేవలు కలకాలం గుర్తుండిపోతాయి

జయశంకర్ భూపాలపల్లి జనవరి 22(వుదయం):

గ్రామాలు కన్నతల్లిలాంటివని, గ్రామాభివృద్ధికి చేసిన సేవలు కలకాలం గుర్తుండిపోతాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు గురువారం జిల్లా కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహంలో జరుగుతున్న సర్పంచుల శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి స్పష్టమైన ప్రణాళికతో వ్యవస్థను ఏర్పాటు చేసుకొని ఆదర్శ గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దాలని అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి పంచాయతి లకు వచ్చే నిధులపై పూర్తి అవగాహన కలిగి, వాటిని సమర్థంగా వినియోగించి సమగ్ర అభివృద్ధి సాధించాలని సూచించారు. పదవులు తాత్కాలికమని, వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని చిరస్థాయిగా పేరు నిలిచేలా అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు.గ్రామాల అభివృద్ధికి ఇప్పటికే రూ.237 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచులు, సర్పంచులు సమన్వయంతో ప్రజల గుండెల్లో నిలిచే పనులు చేయాలని సూచించారు. గ్రామస్థాయి మాస్టర్ ప్లాన్ రూపొందించుకొని, గ్రామసభల ద్వారా ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి సాధించాలని పేర్కొన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు త్వరలో మంజూరవు తాయని తెలిపారు.పుట్టి పెరిగిన ఊరికి రాష్ట్ర, జాతీయ అవార్డులు సాధించేలా కృషి చేయాలని, ఇష్టంతో కష్టపడి పనిచేయాలని సర్పంచులకు సూచించారు. మహిళా సంఘాల ద్వారా అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో సర్పంచులు భాగస్వాములు కావాలని కోరారు. కటిక పేదరిక నిర్మూలన, చిన్నపిల్లల వివాహాల నివారణలో సర్పంచుల పాత్ర కీలకమని అన్నారు. అధికారం ఉందని నిధుల దుర్వినియోగానికి పాల్పడవద్దని హెచ్చరించారు. ఈ సందర్భంగా సమ్మక్క-సారక్క జాతరకు సర్పంచులను ఆహ్వానించారు.అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ శిక్షణలో ఇచ్చిన అంశాలపై పూర్తి అవగాహన కలిగి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో సమగ్ర పాత్ర పోషించాలని సూచించారు. .ఈ సమావేశంలో ఎమ్మెల్యే సత్యనారాయణ రావు ఎస్పీ సంకీర్త్, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, డీపీఓ శ్రీలత పాల్గొన్నారు.

మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

బ్లాక్ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడు అస్రార్ ఖురేషి

జయశంకర్ భూపాలపల్లి జనవరి 22(వుదయం) :

మైనార్టీల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని బ్లాక్ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడు అస్రార్ ఖురేషి అన్నారు భూపాలపల్లి మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో 202627 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని 5వ తరగతి ప్రవేశాల కోసం రూపొందించిన గోడ పత్రికను గురువారం మైనార్టీ నాయకులు మైనారిటీ పెద్దలతో కలిసి అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం అనంతరం మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడు అస్రార్ ఖురేషి వుదయం ప్రతినిధితో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీ విద్యకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. మైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మైనార్టీ శాఖ మంత్రి అజారుద్దీన్, మైనార్టీ రెసిడెన్షియల్ (టీఎంఆర్ఐఎస్) చైర్మన్ ఫైమ్ ఖురేషిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.2026-27 విద్యా సంవత్సరంలో మైనార్టీ విద్యార్థులు అధిక సంఖ్యలో మైనార్టీ గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలు పొందాలని ఆయన కోరారు. గురుకులాలలో నాణ్యమైన విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ, విద్యార్థుల మానసిక వికాసానికి అనుగుణంగా పాఠశాలలను నిర్వహిస్తున్నారని తెలిపారు.ఉచిత వసతి, భోజన సదుపాయాలతో పాటు నాణ్యమైన విద్య అందిస్తున్న మైనార్టీ గురుకుల పాఠశాలలను మైనార్టీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, తమకు తెలిసిన విద్యార్థులను కూడా గురుకులాల్లో చేర్చేలా ప్రోత్సహించాలని కోరారు.

పిహెచ్‌సి ఆకస్మిక తనిఖీ

– డాక్టర్ బి సాంబశివరావు

వరంగల్, జనవరి 22 (వుదయం) :

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ డాక్టర్ బి సాంబశివరావు గురువారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చెన్నరావుపేటలో పర్యటించినారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది హాజరు పట్టిక, ఐఎల్ఆర్ వ్యాక్సినేషన్ల స్తితి, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ప్రగతి నివేదికలు పరిశీలించి తగిన సూచనలు చేస్తూ అన్ని కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేయాలని ఆన్లైన్లో అప్డేట్ చేయాలని ఆదేశించినారు. గర్భిణీ స్త్రీలు పిల్లలకు అందించే వ్యాధి నిరోధక టీకాలు సమయానుకూలంగా అందించి వారికి ఎలాంటి వ్యాధులు రాకుండా చూడాలని కోరారు. సీజనల్ వ్యాధుల పై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆనారోగ్య సమస్యలు గుర్తించిన వెంటనే పరీక్షలు చికిత్సలు అందించి ప్రజల ఆరోగ్య అవసరాలను తీర్చాలని ఆదేశించినారు.

సంక్రమిత అసంక్రమిత వ్యాధులపై అవగాహన కల్పిస్తూ వ్యాధులు వ్యాప్తి చెందకుండా చూడాలని ఆదేశించినారు చలికాలం ఎక్కువగా ఉన్నందు వలన ప్రజలకు తగిన ఆరోగ్య సలహాలు అందించాలని ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు నిరంతరము ఇంటింటి సర్వే ద్వారా తెలుసుకొని పరీక్షలు చేసి చికిత్సలు అందించాలని ఆదేశించినారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ప్రతి ప్రభుత్వ వసతి గృహాలకు వెళ్లి విద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు రాకుండా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని అలాగే వ్యాధి గ్రస్తులు ఎక్కువగా నమోదైన ప్రాంతాలలో ప్రత్యేకమైన మెడికల్ క్యాంపులు నిర్వహించి అవగాహన కల్పించి తగిన చికిత్సలు అందించాలని తెలిపినారు వైద్య సిబ్బంది ఎవరు కూడా వారి విధి నిర్వహణలో నిర్లక్ష్యము వహిస్తే వారిపైన సిసిఏ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ బి.సరోజ, యం.ఎల్.హెచ్.పి. సహజ, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సిసి నాగరాజు, సిహెచ్ఓ బి.భద్రయ్య వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇందిరమ్మ పనులను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ బి.ఎమ్.సంతోష్

గద్వాల, జనవరి 22 (వుదయం) :

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రత్యేక దృష్టి సారించి పురోగతిని సాధించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత ఎంపీడీవో లతో నిర్మాణపు పనుల పురోగతిపై మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జిల్లా ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో 19వ స్థానంలో ఉందని, అందరూ సమన్వయంతో పనులను వేగవంతం చేసి పురోగతి సాధించాలన్నారు. రాష్ట్రప్రభుత్వము ఇప్పటి వరకు జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు జిల్లాకు రూ.75 కోట్లను లబ్ధిదారులకు మంజూరు చేసినట్లు తెలిపారు. మంజూరీలు పొందిన వారందరూ తక్షణమే ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ, క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. 45 రోజుల లోపు మార్క్ అవుట్ చేయని లబ్ధిదారులకు రద్దు చేసి వారి స్థానంలో అర్హులైన కొత్త లబ్ధిదారులను గుర్తించి ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. అలంపూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మరింత ప్రగతి సాధించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇండ్ల నిర్మాణ పనులు నిర్దేశిత గడువులో పూర్తయ్యేలా ఎంపీడీవోలు గ్రామ కార్యదర్శులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆయా నిర్మాణ దశలను బట్టి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నేరుగా వారి ఖాతాలలో బిల్లులు జమ అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో లబ్ధిదారుల వివరాలను ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పోర్టల్‌లో ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. సమావేశంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస రావు, జెడ్.పి. డిప్యూటీ సి.ఈ.ఓ నాగేంద్రం,డిపిఓ శ్రీకాంత్,ఎంపీడీఓలు, పాల్గొన్నారు.

సింగిల్ ఫేస్ విద్యుత్తు లైను ఏర్పాటు

ఖానాపురం, జనవరి 22 (వుదయం):

మండలంలోని మంగళవారిపేట గ్రామ పరిధిలోని డంపింగ్ యార్డ్ కు, స్మశాన వాటికకు సింగల్ ఫేస్ విద్యుత్ లైన్ ఏర్పాటు చేసినట్లు గ్రామ ఉపసర్పంచ్ భూషబోయిన రాజుయాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని డంపింగ్ యార్డ్ , స్మశాన వాటికు సింగిల్ ఫేస్ విద్యుత్ సౌకర్యం లేక లైటింగ్ ఏర్పాటు చేయలేదని ప్రస్తుతం ఇట్టి పనులను దగ్గరుండి చేయించి స్మశాన వాటికకు డంపింగ్ యార్డ్ కు లైటింగ్ ఏర్పాట్లు తెలుపుతూ, అలాగే గ్రామానికి ఉపయోగించే మంచినీటి బాబుకి ప్రత్యేకంగా త్రీఫేస్ లైను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మూడు వీరన్న,గోంది నరసయ్య, నాయకులు బత్తుల శ్రీను, జీపీ సిబ్బంది పోసాని ఐలుమల్లు, విజయ్ విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య స్కూల్‌లో 'అరైవ్ అండ్ అలైవ్'

గద్వాల, జనవరి 22 (వుదయం):

"విద్యతో పాటు విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు, భద్రతా అవగాహన పెంపొందించడం కూడా అత్యంత అవసరం అని ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య స్కూల్ లో ట్రాఫిక్ పోలీస్ వారి ఆధ్వర్యంలో 'అరైవ్ అండ్ అలైవ్' రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు మాట్లాడుతూ విద్యార్థులకు రోడ్డు భద్రతకు సంబంధించిన నియమాలు, జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలైన అతి వేగం, నిర్లక్ష్యం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ ఉపయోగం వంటి అంశాలను వారు వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కార్ ప్రయాణికులు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలి. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించాలి అని స్పష్టం చేశారు. జీబ్రా క్రాసింగ్ వినియోగం, రోడ్డు దాటే సమయంలో ఇరు వైపులా చూసి దాటడం, పిల్లలు రోడ్డుపై ఆడకూడదనే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదం జరిగినప్పుడు వెంటనే 100/112 కు కాల్ చేయడం, బాధితుడికి ప్రాథమిక సహాయం అందించడం ఎంత ముఖ్యమో వివరించారు. "విద్యతో పాటు విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు, భద్రతా అవగాహన పెంపొందించడం కూడా అత్యంత అవసరం మరియు చిన్న వయసులోనే రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తే, వారు జీవితాంతం ట్రాఫిక్ నియమాలను గౌరవించే బాధ్యతాయుత పౌరులుగా మారుతారు. ఈ తరహా అవగాహన కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిరంతరం కొనసాగిస్తాం" అని తెలిపారు.

విద్యార్థులు చిన్న వయసు నుంచే ట్రాఫిక్ నియమాలు పాటిస్తే భవిష్యత్తులో ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని, "సురక్షితంగా వెళ్లి సురక్షితంగా తిరిగి రావడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని అయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులచే వ్యాసరచన పోటీ నిర్వహించి, ఉత్తమ వ్యాసరచన రాసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై 2 జంగిర్, తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

పటాన్‌చెరు, జనవరి 22 (వుదయం):



పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు చోటు చేసుకున్నాయి. ఇస్నాపూర్, గుమ్మడిదల మున్సిపాలిటీలకు చెందిన ఇతర పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు గారి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ చేరికలతో నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలం మరింత పెరిగినట్లు రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత మాట్లాడుతూ, పటాన్‌చెరు ప్రాంతంలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజల నుంచి రోజురోజుకీ ఆదరణ పెరుగుతోందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, స్థానిక అవసరాలకు అనుగుణంగా పని చేసే పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. పటాన్‌చెరు ఇండస్ట్రియల్ ఏరియా కావడం వల్ల ఇక్కడి ప్రజల సమస్యలు, మౌలిక వసతుల అవసరాలు ప్రత్యేకంగా ఉంటాయని, వాటి పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ సానుకూల దృక్పథంతో పనిచేస్తుందని నాయకులు అన్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలపడేందుకు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.

ఈ చేరిక కార్యక్రమంలో ఎర్రోల శ్రీనివాస్ గారు, ఆదర్శ్ రెడ్డి గారు, భాస్కర్ రెడ్డి గారు, గడీల శ్రీకాంత్ గౌడ్ గారు, గోవర్ధన్ రెడ్డి గారు, సోమి రెడ్డి గారు, మాద్రి పృథ్వీరాజ్ గారు, శ్రీధర్ చారి గారు, మెరాజ్ ఖాన్ గారు, చిన్న గారు తదితరులతో పాటు పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నూతనంగా పార్టీలోకి వచ్చిన నాయకులు, కార్యకర్తలకు బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఇకపై పటాన్‌చెరు నియోజకవర్గంలో పార్టీ సంస్థాగత బలోపేతం కోసం మండల, డివిజన్ స్థాయిలో కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని నేతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా బీఆర్ఎస్ పని చేస్తుందని, రానున్న రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని నాయకులు పేర్కొన్నారు.

సదర్న్ ఇండియా సైన్స్ ఫెయిర్ లో విద్యార్థుల సందడి

పటాన్చెరు, జనవరి 22 (వుదయం):

కొల్లూరు క్యాంపస్‌లోని గాడియం స్కూల్‌లో నిర్వహించబడుతున్న సదర్న్ ఇండియా సైన్స్ ఫెయిర్ (SISF-2026) నాలుగో రోజు కూడా విద్యార్థులు, ఉపాధ్యాయులు మర

కొండపల్లి–విజయవాడ రైల్వే ట్రాక్ వెంబడి

మురుగు సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టండి

- దక్షిణ మధ్య రైల్వే జీఎంను కలిసి విజ్ఞప్తి చేసిన విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్
- ఉపగ్రహ రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని ఎంపీ వినతి

విజయవాడ జనవరి 22 వుదయం న్యూస్ బ్యూరో: – కొండపల్లి రైల్వే స్టేషన్ నుంచి విజయవాడలోని కృష్ణ మిల్క్ యూనియన్ వరకు రైల్వే ట్రాక్ వెంబడి మురుగునీరు, వర్షపు నీరు పేరుకుపోయే సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. ఈ మేరకు సికింద్రాబాద్ రైల్ నిలయంలో గురువారం ఎంపీ కేశినేని శివనాథ్, బిజెపి మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి నూతలపాటి బాలకోటేశ్వరరావు , ఇతర నాయకులు అధికారులతో రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవను కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ కొండపల్లి–విజయవాడ మధ్య కీలకమైన రైల్వే కారిడార్ వెంబడి శాస్త్రీయ డ్రైనేజీ వ్యవస్థ, క్రాస్ డ్రైనేజీ నిర్మాణాలు, ఛానెల్ కనెక్టివిటీ లేకపోవడం వల్ల వర్షాకాలంలోనే కాకుండా స్వల్ప వర్షపాతం సమయంలో కూడా నీరు నిలిచిపోతుందని తెలిపారు. దీని కారణంగా కొన్ని ప్రాంతాల్లో గట్టు కోతకు గురవడం, ట్రాక్ బలహీనపడటం, భద్రతా కారణాలతో రైళ్ల వేగం తగ్గించడం వల్ల కార్యాచరణ జాప్యాలు జరుగుతున్నాయని వివరించారు. అంతే కాకుండా ట్రాక్‌కు సమీపంలోని నివాసితులు, పరిశ్రమలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నాయని పేర్కొన్నారు.

సమగ్ర నీటి నిర్వహణ వ్యవస్థ

కొండపల్లి పారిశ్రామిక ప్రాంతం నుంచి సరుకు రవాణా అధికంగా ఉండటం, ఈ లైన్ వ్యూహాత్మకంగా ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉండటాన్ని దృష్టిలో ఉంచుకుని, సమగ్ర నీటి నిర్వహణ వ్యవస్థను ప్రాధాన్యతపై చేపట్టాలని ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించి మొత్తం విస్తరణపై సాంకేతిక అంచనా నిర్వహించి, డ్రైనేజీ ఛానెల్‌లు, కల్వర్టులు, లింక్డ్ అవుట్‌ఫ్లో వ్యవస్థలతో కూడిన నెట్‌వర్క్‌ను రూపొందించి అమలు చేయాలని కోరారు. అవసరమైతే స్థానిక మున్సిపల్, నీటిపారుదల శాఖలతో సమన్వయం చేసుకుని తగిన బడ్జెట్ కేటాయింపులు చేయాలని సూచించారు.

శాటిలైట్ రైల్వే స్టేషన్ ఏర్పాటు

అలాగే విజయవాడ రైల్వే స్టేషన్‌పై పెరుగుతున్న ప్రయాణికుల రద్దీని తగ్గించేందుకు శాటిలైట్ రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఎంపీ కేశినేని శివనాథ్ ప్రస్తావించారు. బల్బ్ లైన్ల సమీప ప్రాంతాల్లో విస్తారమైన ఓపెన్ ల్యాండ్ అందుబాటులో ఉండటం, ప్రధాన రహదారులు, ఎయిర్‌వేస్‌లకు అనుసంధానం ఉండటం, భవిష్యత్తులో అమరావతి కొత్త రైల్వే లైన్‌కు దగ్గరగా ఉండటం వంటి అంశాలను వివరించారు. ఈ ప్రాంతంలో హాల్ట్ లేదా ఉపగ్రహ రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తే అమరావతి, ఔటర్ రింగ్ రోడ్డు వంటి మౌలిక సదుపాయాలకు మెరుగైన కనెక్టివిటీ లభిస్తుందని, అలాగే విజయవాడ ప్రధాన రైల్వే స్టేషన్‌పై ప్రయాణికుల రద్దీ తగ్గుతుందని తెలిపారు. కార్యక్రమంలో సి.ఎ.మో. ఆర్.ఎస్.పి సందీప్ కుమార్ జైన్, డి.జి.ఎమ్ ఉదయనాథ్ కోట్ల, సెక్రటరీ జి.ఎమ్. మల్లాది శ్రీనివాసరావు, వడ్లమూడి జగన్ మోహన్ రావు, జాలిపర్తి గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం

- విద్యారంగ సమస్యలపై పోరాటల్లో ముందుండాలి
- పీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు

కడప, జనవరి 22, (వుదయం ప్రతినిధి) రాష్ట్రంలో వేలాది మంది పేద, బడుగు, వెనుకబడిన వర్గాల విద్యార్థులు పెండింగులో వున్న 7500 కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలనీ పి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి సుబ్బారాయుడు రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు.నంద్యాల జిల్లా కేంద్రంలో పి ఎస్ యు విద్యార్థి సంఘం లో చేరిన వారికి కండువా వేసి ఆహ్వానించారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్ కోసం నెలల తరబడి ఎదురు చూస్తున్నా, కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది అన్నారు. విద్య హక్కును కాలరాస్తూ, పేద విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని మండిపడ్డారు.ఫీజులు చెల్లించలేక విద్యార్థులు కాలేజీల యాజమాన్యం తో ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. అలాగే చదువు మానేసే పరిస్థితులు ఏర్పడుతున్నా ప్రభుత్వానికి కనీస స్పందన లేదు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలేసి, విద్యపై ఖర్చును తగ్గించడం దుర్మార్గమైన పాలనకు నిదర్శనం అన్నారు.పేద విద్యార్థులపై అధిక ఫీజుల భారం మోపడం అన్యాయం. ఫీజు రియాంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకుండా కాలయాపన చేయడం దారుణం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వంమేల్కొని పెండింగ్‌లో ఉన్న మొత్తం ఫీజు రియాంబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థుల హక్కుల కోసం జరిగే ప్రతి పోరాటంలో పీఎస్ యూ ముందుండి పోరాడుతుందని హెచ్చరించారు. అలాగే పి ఎస్ యు నంద్యాల జిల్లా కన్వీనర్ గా సురేష్ సభ్యులుగా 10 మందిని ఎన్నుకున్నారు.

పరామర్శతో వెల్లువెత్తిన అభిమానం

నేతలు, అభిమానులతో నిండిన మాజీ ఎమ్మెల్యే నివాసం

కావలి, జనవరి 22, వుదయం న్యూస్: కావలి మాజీ శాసన సభ్యులు, వైసిపి నియోజకవర్గం ఇంచార్జీ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నివాసం రెండవ రోజు గురువారం అభిమానులు, నేతలు, ప్రముఖులతో వెల్లువెత్తింది. గుండె శస్త్రచికిత్స చేయించుకుని ప్రజల సందర్శనార్థం కావలి పట్టణానికి విచ్చేసిన రెండవ రోజు కూడా అశేష జన సమూహము ఆత్మీయ అభిమానుల తో వారి ఇంట నెలకొని ఉన్న దృశ్యాలు చూచినట్లయితే తమ అభిమాన ప్రజానాయకుడు అనారోగ్య కారణాల వలన అందుబాటులో లేక హృద్రోగ శస్త్ర చికిత్స చేయించుకుని వచ్చారని తెలిసి తండోపతండాలుగా వారిని దర్శించుకునేందుకు రావడం జరిగింది. సందర్భంగా మాజీ ఎమ్మెల్యే , రాష్ట్ర వైసిపి ఇసి మెంబర్ కాటమరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, నెల్లూరు రూరల్ వైసీపీ ఇంచార్జ్ ఆనం విజయ కుమార్ రెడ్డి, వారి సతీమణి నెల్లూరు జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ మరియు మాజీ కార్పొరేటర్ మదన్ మోహన్ రెడ్డి, వైసీపీ నాయకులు కార్యకర్తలు విచ్చేసి తమ అభిమానాన్ని కనపరచి పరామర్శించారు. వారి ఇల్లు నేడు జనసంద్రమైంది.నిజమైన ప్రజానాయకుడు అంటే ఇలా ఉంటాడు అనే సంఘటనను నేడు చూసినట్లయితే అస్మ దీయులు దీవులు కి కూడా అర్థమవుతుంది, చిన్నారుల నుండి యవనస్తుల నుండి పెద్దల సైతం గుర్గురువులు సతీ సమేతంగా వారిని ఆశీర్వదించడానికి బహు దూరం నుండి వచ్చి వారి ఆత్మీయతను చూపుతూ పలకరించి దీవించిన విధానం ఎంతైనా గొప్పది అని, నిజమైన స్వచ్ఛమైన శ్వేత సౌధం ల మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి నివాసం నిలిచిన వైనం కనిపించింది.

జాతీయ సమ్మెను జయప్రదం చేయండి

కోదాడ జనవరి 22(వుదయం) ఆర్టీసీ రక్షణ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో ఆర్టీసీ కార్మికులందరూ పాల్గొనాలని స్టాఫ్ & వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి కే ఎస్ రెడ్డి అన్నారు. కొట్టాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకోవాలని, ఆర్టీసీ కార్మికులకు వేతన సవరణ చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర కమిటీ డిమాండ్ డే పిలుపులో భాగంగా కోదాడ కు హాజరై అనంతరం జరిగిన డిపో కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్ లు గా మార్చి కార్మిక హక్కులను హరించిందన్నారు. అనంతరం డిపో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. డిపో,అధ్యక్ష కార్యదర్శులుగా సతీష్,సోమయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్, డిపో నాయకులు శ్రీదేవి, నాగమణి, వెంకటేశ్వర్లు, సరోజన, శ్రీనివాస్, డి ఎస్ రావు తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పి ఇంట్లోకి దూసుకెళ్లిన కారు

బద్వేల్, జనవరి 22, (వుదయం ప్రతినిధి) బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని వాసుదేవ హాస్పిటల్ పక్కన ఉన్న ఓ ఇంటిలోకి కారు దూసుకెళ్లింది. పద్మావతి హాస్పిటల్ రోడ్డు నుంచి నేరుగా వచ్చిన కారు ఇంటి గేటును బద్దలు కొట్టుకుంటూ లోపలికి ప్రవేశించింది. ఈ ఘటన ప్రమాదవశాత్తు చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఐదు రోజుల పని దినాల అమలుకు..

కోదాడలో బ్యాంకు ఉద్యోగుల బైక్ ర్యాలీ

కోదాడ జనవరి 22(వుదయం) ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వారానికి ఐదు రోజుల పని దినాలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ కోదాడలో అన్ని బ్యాంకుల యూనియన్లు పట్టణంలో భారీ బైక్ ర్యాలీ ప్రదర్శన చేపట్టారు. గురువారం సాయంత్రం స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI) ప్రధాన శాఖ ఎదుట వివిధ బ్యాంకుల ఉద్యోగులు, సిబ్బంది పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఐదు రోజుల పని దినాల డిమాండ్ ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉందని, కేంద్ర ప్రభుత్వం దీనిపై మొండి వైఖరి వీడాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బ్యాంకుల్లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, దీనివల్ల ఉన్న ఉద్యోగులపై పని ఒత్తిడి విపరీతంగా పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి, కొత్త నియామకాలు చేపట్టాలని వారు కేంద్రాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ నిరసన కార్యక్రమంలో మేనేజర్ శివకుమార్, చీఫ్ మేనేజర్ వీరస్వామి, వెంకటరత్నం, ఉమా మహేష్, చిట్టిబాబు, రాము, నందన్ రెడ్డి, సౌజన్య, రమ్య, సాయి వివిధ బ్యాంకుల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు. పాల్గొన్నారు.

పులిగడ్డలో రైతు శిక్షణా కార్యక్రమం

అవనిగడ్డ జనవరి22 (వుదయం ప్రతినిధి): పులిగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ అధ్యక్షతనఅవనిగడ్డ ఉద్యాన అధికారి యన్ .రమేశ్ పులిగడ్డ గ్రామములో రైతులకు శిక్షణా కార్యక్రమము నిర్వహించారు. ఆయిల్ పామ్ తోటల పేంపకంకి వందశాతం మొక్కలను పూర్తి ఉచితంగా అందచేస్తామని హెక్టరు కు రూ.5250 4 సంవత్సరాల అనంతరం పంటలకు 21000రూపాయలు అందజేస్తామని చెప్పారు..అదేవిధంగా మామిడీ పూత సమయంలో ప్లానో ఫిక్స్ అనే మందును 10 లీటర్ల నీటికి 4మిల్లీ లీటర్లు 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకుంటే పూత మరియు పిందే రాలకుండా ఉంటుందని తెలిపారు. అదే విధంగా ఇమడ క్లోప్రెడ్ అనే మందును 10 లీటర్ల నీటికి 5 ఎంఎల్ చొప్పున పిచికారీ చేస్తే రసం పీల్చే పురుగులను అరికట్టవచ్చు అన్నారు.. వ్యయసాయ యంత్ర పరికరాలు బ్యాటర్రీ మరియు తైవాన్ స్ప్రేయర్స్, రొటోవేటర్ మరియు ఇతర వ్యవసాయ పనిముట్లను 50% సబ్సిడీ తో అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమములో అవనిగడ్డ వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, వుండవల్లి ఆగ్రోస్ మేనేజర్ హరి కృష్ణ మరియు రైతులు పాల్గొన్నారు.

క్యాన్సర్ చికిత్సలో విప్లవం..

హైదరాబాద్ శాస్త్రవేత్తల అద్భుత ఆవిష్కరణ



ఆత్మకూరు వు(దయం ప్రతినిధి) జనవరి 22వ తేదీ క్యాన్సర్ చికిత్సలో హైదరాబాద్ శాస్త్రవేత్తల కీలక ముందడుగు బంగారు పూత పూసిన నానో కణాలతో నూతన చికిత్సా విధానం కాంతిని ఉపయోగించి క్యాన్సర్ కణాలను నేరుగా నాశనం చేసే టెక్నాలజీ ఈ విధానం ఫంగల్ ఇన్ఫెక్షన్లనూ నియంత్రిస్తుందని వెల్లడి క్యాన్సర్ చికిత్స రంగంలో హైదరాబాద్ శాస్త్రవేత్తలు సరికొత్త ఆవిష్కరణతో కీలక ముందడుగు వేశారు. చర్మ క్యాన్సర్ (మెలనోమా)ను దుష్ప్రభావాలు లేకుండా అత్యంత సమర్థవంతంగా నాశనం చేసే ఒక వినూత్న విధానాన్ని అభివృద్ధి చేశారు. ఐఐటీ–హైదరాబాద్ , సీఎస్ఐఆర్–ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ పరిశోధకులు సంయుక్తంగా ఈ ఘనత సాధించారు. ఈ నూతన విధానంలో బంగారు పూత పూసిన కాల్షియం పెరాక్సైడ్ నానో కణాలను ఉపయోగిస్తారు. వీటిని శరీరంలోకి ప్రవేశపెట్టినప్పుడు, అవి నేరుగా క్యాన్సర్ కణాలకు అతుక్కుంటాయి. ఆ తర్వాత ఫొటోథర్మల్ థెరపీ ద్వారా ప్రత్యేక కాంతిని క్యాన్సర్ ఉన్న ప్రదేశంపై ప్రసరింపజేస్తారు. దీనివల్ల నానో కణాల్లోని బంగారం వేడెక్కి విపరీతమైన ఉష్ణాన్ని పుట్టిస్తుంది. అదే సమయంలో కాల్షియం పెరాక్సైడ్ నుంచి ఆక్సిజన్ విడుదలై క్యాన్సర్ కణాలను మరింతగా దెబ్బతీస్తుంది.ఈ పద్ధతిలో ఆరోగ్యకరమైన కణాలకు దాదాపు ఎలాంటి నష్టం జరగదని శాస్త్రవేత్తలు తెలిపారు. బాధాకరమైన కెమోథెరపీ, సంక్లిష్టమైన శస్త్రచికిత్సల అవసరం లేకుండానే క్యాన్సర్‌ను నయం చేయడానికి ఇది దోహదపడుతుంది. అంతేకాకుండా, క్యాన్సర్ రోగుల్లో రోగనిరోధక శక్తి తగ్గడం వల్ల వచ్చే ఫంగల్ ఇన్ఫెక్షన్లను కూడా ఈ నానో కణాలు సమర్థవంతంగా ఎదుర్కొంటాయని తేలింది. ఐఐటీ హైదరాబాద్ బయోమెడికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన డాక్టర్ అరవింద్ కుమార్ రంగన్ నేతృత్వంలో ఈ పరిశోధన జరిగింది. ఎలుకలపై జరిపిన ప్రయోగాల్లో క్యాన్సర్ కణితుల పరిమాణం గణనీయంగా తగ్గిందని పరిశోధకులు గుర్తించారు. 'సియాసత్' డైలీ కథనం ప్రకారం, ఈ పరిశోధన వివరాలు ప్రఖ్యాత 'కమ్యూనికేషన్స్ కెమిస్ట్రీ' సైన్స్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

మధిర డిపోలో జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు

మధిర,జనవరి 22,(వుదయం ప్రతినిధి) మధిర డిపో లో జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాలు నిర్వహించారు.మధిర డిపోలో గురువారం నాడు ప్రమాద రహిత డ్రైవర్ ఉద్యోగుల అయినడి. శ్రీనివాసరావు,జి. మురళీ బాబు, కేఎస్ రాజు లను సన్మానించడం జరిగింది.సన్మాన సభకు వరప్రసాద్ ఎంవిఐ వైరా,సురేష్ సిఐ ఆఫ్ పోలీస్ ముఖ్య అతిథులుగా హాజరు అయ్యి, ప్రమాద రహిత డ్రైవర్స్ కు సన్మానిచడం జరిగింది. మరియు రోడ్డు భద్రత మాసోత్సవాల పై ఎస్ఎఫ్ ఎస్ స్కూల్ నందు వ్యాస రచన పోటీ నిర్వహించడం జరిగింది. ఈ వ్యాస రచన పోటీలో, మొదటి బహుమతి ఎస్.కె. బషీరుద్దీన్ 9వ తరగతి,రెండవ బహుమతి నాగపూర్ణిక 9వ తరగతి, మూడవ బహుమతి వెంకట్ లాస్య 9వ తరగతి బహుమతులు పొందారు.ఈ కార్యక్రమంలో మధిర డిపో మేనేజర్ ఆర్. రామయ్య డిపో సిబ్బంది పాల్గొన్నారు.

వీఆర్ఓపై వేధింపుల కేసు నమోదు

చెన్నూరు, జనవరి 22, (వుదయం ప్రతినిధి) కడప జిల్లా చెన్నూరు మండలంలో విధులు నిర్వహిస్తున్న విఆర్ఓపై వేధింపుల కేసు నమోదు చేసినట్లు సీఐ కృష్ణారెడ్డి తెలిపారు. ఆధార్ కార్డు సవరణ కోసం వీఆర్వో వద్దకు వెళ్లిన బాలికను పరిచయం చేసుకొని ప్రేమ పేరుతో వేధించాడని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధిత కుటుంబం ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు. విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామన్నారు.

గజ్వేల్ మున్సిపల్ పీఠం గులాబీదే.. గజ్వేల్ గడ్డ కేసీఆర్ అడ్డా

గజ్వేల్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి

గజ్వేల్, జనవరి 22 (వుదయం ప్రతినిధి) రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గజ్వేల్ మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని, గజ్వేల్ గడ్డ ఎప్పటికీ కేసీఆర్ అడ్డానే అని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గురువారం పార్టీ శ్రేణులతో జరిగిన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. గజ్వేల్ నియోజకవర్గంలో కేసీఆర్ గారు చేసిన అద్భుతమైన అభివృద్ధిని ప్రజలు మర్చిపోలేదని అన్నారు. ఒకప్పుడు వెనుకబడిన గజ్వేల్‌ను దేశం గర్వించే స్థాయికి తీసుకెళ్లిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని కొనియాడారు. ఈ అభివృద్ధిని చూసి ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. అధికారం చేపట్టి రెండు ఏళ్లు గడుస్తున్నా, గజ్వేల్‌లో కానీ, రాష్ట్రంలో కానీ కొత్తగా జరిగిన అభివృద్ధి ఏమీ లేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని, ప్రజల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ వైఖరిని గమనిస్తున్న ప్రజలు ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని, గజ్వేల్ మున్సిపల్ పీఠాన్ని మరోసారి బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని వంటేరు ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు. కార్యకర్తలు ఏమాత్రం తగ్గకుండా క్షేత్రస్థాయిలోకి వెళ్లి కేసీఆర్ చేసిన అభివృద్ధిని ఇంటింటికీ వివరించాలని ఆయన పిలుపునిచ్చారు.

కోదాడ యూనిట్ కార్యాలయం గుడిబండకు త్వరలో మార్పు

కోదాడ జనవరి 22(వుదయం) కోదాడ రవాణా శాఖ యూనిట్ కార్యాలయాన్ని గుడిబండలో కేటాయించిన 2 ఎకరాల నూతన స్థలానికి తరలించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ స్థలాన్ని సూర్యపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, కోదాడ డివిజన్ ఆర్డీవో, ఎమ్మార్వో సమన్వయంతో రవాణా శాఖకు కేటాయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ జిల్లా రవాణా అధికారి ఎస్. జయప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు గుడిబండలోని నూతనంగా కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారులు రాజా మొహమ్మద్, కె. శ్రీనివాసులు, అసిస్టెంట్ మోటార్ వాహన తనిఖీ అధికారులు సంపత్ గౌడ్, జి.ఆర్. చరణ్ పాల్గొన్నారు.కొదాడ మోటార్ వాహన తనిఖీ అధికారి జిలానీ షేక్ నూతన యూనిట్ కార్యాలయానికి కేటాయించిన భూమి వివరాలను వివరించి, స్థలాన్ని అధికారులకు చూపించారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు ఈ స్థలం అనుకూలంగా ఉందని ఆయన తెలిపారు. ప్రస్తుతం తామరబండలో కొనసాగుతున్న కొదాడ రవాణా శాఖ యూనిట్ కార్యాలయం త్వరలోనే గుడిబండకు పూర్తిగా మారనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈ మార్పుతో కొదాడ ప్రజలకు రవాణా సేవలు మరింత సులభంగా, సమర్థవంతంగా అందనున్నాయని తెలిపారు.

రిక్షా పుల్లర్ బిడ్డ, జడ్జి బిడ్డ ఒకే స్కూళ్లో చదవాలి సుప్రీంకోర్టు

ఆత్మకూరు (వుదయం ప్రతినిధి) జనవరి 22వ తేదీ దేశంలో విద్యా వ్యవస్థ ద్వారా రాజ్యాంగం ఆశించిన 'సౌభ్రాతృత్వం' లక్ష్యాన్ని సాధించే దిశగా సుప్రీంకోర్టు కీలక అడుగు వేసింది. ఒక రిక్షా కార్మికుడి పిల్లలు మల్టీ మిలియనీర్ లేదా సుప్రీంకోర్టు న్యాయమూర్తి పిల్లలతో కలిసి ఒకే తరగతి గదిలో చదువుకున్నప్పుడే అసలైన సామాజిక మార్పు సాధ్యమవుతుందని ధర్మాసనం స్పష్టం చేసింది. విద్యా హక్కు చట్టం (ఆర్‌టీఈ) కింద ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో పేద, వెనుకబడిన వర్గాల పిల్లలకు కేటాయించిన 25% ఉచిత సీట్ల అమలుపై విచారణ చేపట్టింది. ఇందుకు జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఏఎస్ చందుర్కర్‌లతో కూడిన ధర్మాసనం సారథ్యం వహించింది.

'ఒక ఆటో డ్రైవర్ లేదా వీధి వ్యాపారి బిడ్డ, ధనవంతుల బిడ్డతో కలిసి పాఠశాలలో ఒకే బెంచీపై కూర్చోవడం అనేది సహజమైన, నిర్మాణాత్మకమైన ప్రక్రియగా మారాలి. ఇది కేవలం ఒక సంక్షేమ పథకం కాదు. ఆర్టికల్ 21ఏ, 39(ఎఫ్) కింద దేశం చిన్నారులకు ఇచ్చిన హక్కు' అని కోర్టు పేర్కొంది. కులం, తరగతి లేదా ఆర్థిక స్థితిగతుల ఆధారంగా ఉండే 'అనుమానాస్పద గుర్తింపులను' పక్కన పెట్టి, విద్యార్థులు ఒకరితో ఒకరు మమేకంగా ఉండటానికి సెక్షన్ 12 దోహదపడుతుందని ధర్మాసనం వివరించింది.

కొఠారి కమిషన్ నివేదిక ప్రస్తావన

సమాజంలోని అన్ని వర్గాల పిల్లలు వివక్ష లేకుండా విద్యను అభ్యసించే సాధారణ పాఠశాల వ్యవస్థపై గతంలో కొఠారి కమిషన్ ఇచ్చిన నివేదికను కోర్టు ఈ సందర్భంగా గుర్తు చేసింది. పేద పిల్లలు ధనిక వాతావరణంలో ఇమడగలరా అనే సందేహాలను పక్కన పెట్టాలని, ఉపాధ్యాయులు ఆ పిల్లల నేపథ్యాలను ఒక వనరుగా మార్చుకుని వారి గౌరవాన్ని పెంచాలని సూచించింది.

రాష్ట్రాలకు, ఎన్‌సీపీసీఆర్‌కు ఆదేశాలు

విద్యా హక్కు చట్టం లోని సెక్షన్ 12(1)(సీ) కింద ఉన్న ఆదేశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడానికి తగిన నియమ నిబంధనలను రూపొందించాలని ధర్మాసనం స్పష్టం చేసింది. చట్టంలోని సెక్షన్ 38 కింద ఉన్న అధికారాలను ఉపయోగించి, వెనుకబడిన, బలహీన వర్గాల పిల్లల ప్రవేశాలకు సంబంధించి అవసరమైన సబార్డినేట్ చట్టాలను సిద్ధం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. 'సమానత్వం, స్వేచ్ఛ అనేవి వ్యక్తిగత హక్కులు కావచ్చు. కానీ, సౌభ్రాతృత్వం అనేది సంబంధాలపై ఆధారపడి ఉంటుంది. ఇది సంస్థాగత ఏర్పాట్ల ద్వారానే సాధ్యమవుతుంది' ఈ నిబంధనల రూపకల్పన ప్రక్రియ కేవలం ఏకపక్షంగా సాగకూడదని, సంబంధిత విభాగాల భాగస్వామ్యం ఉండాలని కోర్టు సూచించింది. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్లు, జాతీయ, రాష్ట్ర స్థాయి సలహా మండలితో సమగ్రంగా సంప్రదించి విధివిధానాలను ఖరారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేసింది.

రిపోర్టింగ్, పర్యవేక్షణ

ఈ ప్రక్రియ ఎంతవరకు వచ్చిందనే దానిపై సుప్రీంకోర్టు పర్యవేక్షణ గడువును విధించింది. వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు జారీ చేసిన లేదా రూపొందించిన నియమ నిబంధనలకు సంబంధించి పూర్తి సమాచారాన్ని సేకరించాలని ఎన్‌సీపీసీఆర్‌ను ఆదేశించింది. ఈ సమాచారాన్ని క్రోడీకరించి మార్చి 31 లోగా ఒక సమగ్ర అఫిడవిట్‌ను దాఖలు చేయాలని ధర్మాసనం స్పష్టం చేసింది.

విద్యారంగ అభివృద్ధికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెద్దపీట

సిద్దిపేట, జనవరి 21 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బలోపేతానికి ముఖ్యమంత్రి రేవంత్